
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
19వ వసంతంలోకి ...
ఎన్టీఆర్ కృష్ణా
గురువారం 27 నవంబర్ 2025 పేజీలు 8







# దేశ ఐక్యతకు కృషి చేసిన సర్దార్

**పాడి పరిశ్రమపై ఆధారపడిన రైతులు ఇంత వరకూ నష్టపోయిన దాఖలాలు**

**కృష్ణామిల్క్ యూనియన్ జాతీయ పాలదినోత్సవంలో పాల్గొన్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు**

**హనుమాన్ జంక్షన్ మేజర్ న్యూస్ :** దేశ సమగ్రత, ఐకత్య కు సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి మరువలేదని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. బాపులపాడు మండలం వీరవల్లి గ్రామంలోని ప్రాజెక్ట్ కామధేనులో (కృష్ణామిల్క్ యూనియన్)లో బుధవారం జాతీయ పాలదినోత్సవ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో అయన పాల్గొని పాల ఫ్యాక్టరీ అవరణలో సర్దార్ వల్లభాయ్పటేల్ విగ్రహాన్ని ఆవిష్కరించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 565 సంస్థానాలను నయానా, భయానా విలీనం చేసి దేశ సమైక్యతకు బీజం వేయడంతో పాటు రైతులకు సంఘటితం చేసిన మహనీయుడు సర్దార్ వల్లభాయిపటేల్ అన్నారు. కాశ్మీరు సమస్యను పటేల్కు అప్పగించి ఉంటే ఇలాంటి పరిస్థితి ఉండేది కాదన్నారు. అనేక సంవత్సరాల తరువాత ప్రధాని మోడీ చొరవతో ఆర్టికల్ 360 రద్దు చేసి చూపారు ఆ సమయంలో రాజ్యసభ చైర్మన్గా నేను విధులు నిర్వహించడం గర్వకారణంగా భావిస్తున్నానన్నారు. ఏక్ దేశ్మే దో విధాన్, దో జెండా నహీ రహేగా అంటూ చిన్ననాటి నుండి నినాదాలు చేశామన్నారు.అదే స్ఫూర్తితో రాజ్యసభ చైర్మన్ గా అప్పుడు జరిగిన సన్నివేశాలను, ప్రధాని మోడీ సహకారంతో చేసిన పనుల గురించి వివరించారు. ఓటింగ్ జరిగేటప్పుడు, రాజ్యాంగాన్ని గౌరవించడంలో అప్రజాస్వామికంగా వ్యవహరించిన వారిపై కఠినంగా వ్యవహరించానన్నారు. భారత ఉపరాష్ట్ర పతిగా, రాజ్యసభ చైర్మన్గా తన జీవితంలో అది ముఖ్యమైన ఘటనగా ఆయన

మిగతా 2లో

# రైతన్నా.. మీ కోసం స్ఫూర్తితో.. అడుగులేయండి..



**విజయవాడ, నవంబర్ 26, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత నిస్తూ ప్రవేశపెట్టిన రైతన్నా.. మీ కోసం! కార్యక్రమం స్ఫూర్తితో అడుగులేస్తూ ఖరీఫ్ ధాన్యం కొనుగోలుపై ప్రత్యేక దృష్టిపెట్టి రైతులకు ఎక్కడా ఇబ్బంది అనే మాట రాకుండా చూడాలని, సమష్టి కృషితో ముందుకెళ్లాలని జిల్లా డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ ఏవీఎస్ రెడ్డి హాల్లో ఖరీఫ్ (2025-26) ధాన్యం కొనుగోళ్లపై కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మిగతా 2లో...

- ధాన్యం కొనుగోలుపై ప్రత్యేక దృష్టిపెట్టండి
- వాట్సాప్ షెడ్యూలింగ్ సేవలను వినియోగించేలా ప్రోత్సహించండి
- గోనె సంచులకు ఎక్కడా కొరత రాకూడదు
- బహుళ ప్రయోజనాల ఏపీ ఏఐఎంఎస్ యాప్పై అవగాహన పెంచండి
- విస్తృత ప్రజాప్రయోజన కార్యక్రమాల్లో నిర్లక్ష్యం చూపితే చర్యలు తప్పవు
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



# ధాన్యం కొనుగోలును వేగవంతం చేయండి

**కృష్ణాజిల్లా కలెక్టర్‌కు మంత్రి పార్థసారథి**

**పామర్రు మేజర్ న్యూస్ :** రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. బుధవారం మంత్రి మొవ్వ మండలం కారకంపాడు గ్రామ పర్యటన సందర్భంగా మార్గమధ్యలో పామర్రు సెంటరు నుండి గుడివాడ వెళ్లే రహదారిలో రైతులు ఒకవైపు ఆరబెట్టిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి రైతులతో ముఖాముఖి మాట్లాడారు. దాన్యం కొనుగోలుపై రైతుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. మిల్లర్లు, అధికారుల మధ్య

మిగతా 2లో...

# అల్టిమేట్ స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ జెన్ 5తో ఐక్యూ 15 ఆవిష్కరణ



**అత్యుత్తమ పని తీరు కోసం ప్రత్యేకంగా రూపకల్పన**

**విజయవాడ, నవంబర్ 26, మేజర్ న్యూస్ :** అత్యుత్తమ పనితీరుకు ప్రసిద్ధి చెందిన ఐక్యూ ఈరోజు తన ప్రీమియం ఫ్లాగ్‌షిప్ స్మార్ట్‌ఫోన్ ఐక్యూ 15ను ఆవిష్కరించింది. హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్‌లో అత్యుత్తమ సామర్థ్యాలతో రూపొందించిన ఈ ఐక్యూ 15 మరింత వేగం, స్థిరత్వం, మల్టీటాస్కింగ్ సామర్థ్యం కోరుకునే యువ ప్రొఫెషనల్స్ కోసం రూపొందించబడింది. భారతీయ ఫ్లాగ్‌షిప్ ఫోన్లకు కొత్త ప్రమాణాలతో ఐక్యూ 15లో పరిశ్రమలోనే అత్యుత్తమమైన శామసాంగ్ 2కె ఎం14 ఎల్‌ఈపీడీ ఓఎల్‌ఈడీ డిస్‌ప్లేను అందించారు. ఇది ఆండ్రాయిడ్ స్మార్ట్‌ఫోన్‌లో తొలిసారి అందుబాటులోకి వస్తోంది. ఫోన్ 2600 నిట్స్ (హెచ్‌బీఎం) ప్రకాశంతో భారతదేశంలోనే అత్యంత ప్రకాశవంతమైన డిస్‌ప్లేను అందిస్తుంది. 6000 నిట్స్ లోకల్ పీక్ బ్రైటెనెస్‌తో ఏ లోపలి లేదా బయటి వాతావరణంలో అయినా అత్యద్భుత స్పష్టతను ఇస్తుంది. పనితీరు విషయానికి వస్తే ఐక్యూ 15లో భారతదేశంలోనే వేగవంతమైన స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ జెన్ 5 ప్రాసెసర్ ప్రత్యేకమైన సూపర్ కంప్యూటింగ్ చిప్ క్యూ3ను ఉపయోగించారు. ఇది అసమానమైన వేగం, ఎఫిషెన్సీని అందిస్తుంది. భారతదేశంలోనే అతిపెద్ద 8కె సింగిల్ లేయర్ వీసీ కూలింగ్ సిస్టమ్ ఫోన్‌ను అధిక పని భారం ఉన్న సమయంలో కూడా చల్లగా ఉంచుతుంది. ఇందులో భారీ 7000ఎంఏహెచ్ సిలికాన్ అనోడ్ బ్యాటరీను అమర్చారు. ఈ సందర్భంగా ఐక్యూ సీఈఓ నిపుణ్ మార్యా మాట్లాడుతూ పని తీరు విషయంలో రాజీపడని వర్కింగ్ ప్రొఫెషనల్స్, యువ యూజర్ల కోసం ప్రతి హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ ఫీచర్‌ను ఎంతో ఆలోచించి అభివృద్ధి చేశామన్నారు. వేగం, శక్తి, ఇన్నోవేషన్ ఇవి ఐక్యూ బ్రాండ్ విలువలు, ఐక్యూ 15 ఇవన్నీ కొత్త స్థాయికి తీసుకెళ్తుందన్నారు. అమెజాన్ భారత విభాగం కేటగిరీ లీడర్ తమ్మై షా మాట్లాడుతూ ఐక్యూ 15 ఫ్లాగ్‌షిప్ స్మార్ట్‌ఫోన్ ఇన్నోవేషన్‌లో తదుపరి తరాన్ని సూచిస్తోందన్నారు. భారత వినియోగదారులు ఎదురు చూస్తున్న అత్యాధునిక టెక్నాలజీ, అత్యుత్తమ పని తీరును ఇది ఒకచోటకు తీసుకు వస్తుందన్నారు. ఈ డివైస్‌ను అమెజాన్.ఇన్ లో అందుబాటులోకి తీసుకురావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గేమింగ్, ఫొటోగ్రఫీ, రోజు వారీ పని తీరు ఏదైనా ఐక్యూ 15 రాజీపడని పనితీరుతో టెక్ ప్రేమికులను, పవర్ యూజర్లను ఆకట్టుకుంటుందని పేర్కొన్నారు.



## పినపాక రైతన్న మీ కోసంలో మండల టీడీపీ అధ్యక్షులు

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి.కొండూరు మండలం లోని పినపాక గ్రామంలో గౌరవ మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సూచనలతో రైతన్న మీ కోసం కార్యక్రమాన్ని అధికారులు ప్రారంభం చేయగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు, పినపాక గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడులు గాలి శ్రీనివాసరావు, పార్టీ సీనియర్ నాయకులు రైతు సోదరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సరే రైతన్నలకు ఇచ్చిన మాట ప్రకారం రెండో విడత పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ నిధులను రైతన్నల ఖాతాలో జమ చేయడం జరిగిందని, వ్యవసాయం లాభసాటిగా మార్చేందుకు పంచ సూత్రాలను ప్రవేశ పెట్టడం జరిగింది, ఈ పంచ సూత్రాలపై అధికారులు రైతులకు మరింత అవగాహన కల్పించాలని సూచించారు.

## రెండవ రోజు కొనసాగుతున్న రైతన్న మీకోసం



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మైలవరం లోని యాదవ బజారు లోని రైతులతో కలిసి రెండవ రోజు కొనసాగుతున్న రైతన్న మీకోసం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు రైతులతో కలిసి తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ పథకాల గురించి వివరిస్తూ, రైతులకు ఈ ప్రభుత్వం అన్నివేళలా అందుబాటులో ఉంటుందని తెలియజేశారుఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తెలుగు యువత రైతులు పాల్గొన్నారు.



**నిబంధనలకు అనుగుణంగా**

## నాణ్యతా ప్రమాణాలతో రోడ్డు నిర్మించండి

**ఎమ్మెల్యే కుమార్ రాజా**

**పామర్రు మేజర్ న్యూస్ :** రోడ్ల నిర్మాణంలో ఎటువంటి అవకతవకలు లేకుండా నిబంధనలకు అనుగుణంగా నాణ్యతా ప్రమాణాలతో నిర్మించాలని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా విజ్ఞప్తి చేశారు. పామర్రు మండల పరిధిలోని జుజ్జువరం గ్రామంలో 23 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్డు నిర్మాణం జరుగుతున్న తీరును ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామస్తులు కూడా ఈ రోడ్డు నిర్మాణంలో తమ బాధ్యతగా నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని విజ్ఞప్తి చేశారు. ఓనెగ్గిసి రోడ్డుగా పిలవబడే ఈ రహదారి గత 15 సంవత్సరాలుగా నిర్మాణం జరగడంలేదని గ్రామస్తులు పలుమార్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఆయన ప్రత్యేకంగా చొరవచూపి మండల పరిషత్ నుండి 15వ ఆర్థిక సంఘ నిధులను మంజూరు చేయించారు. దీంతో గ్రామస్తులు తమ చిరకాల స్వప్నం నెరవేరుతోందని ఆనందం వ్యక్తం చేశారు. దాదాపు 250 మీటర్ల పొడవు 4 మీటర్లు వెడల్పుతో ఈ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజా తో పాటు పామర్రు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జన్ను శోభన్ బాబు, కాంట్రాక్టర్ జన్ను శ్రీనివాసరావు పలువురు గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

# ఒక్కపట్ల వారి పాలెం గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన



**నాగాయలంక నవంబర్ 26 మేజర్ న్యూస్ :** నాగాయలంక మండలం ఒక్కపట్ల వారి పాలెం గ్రామపంచాయతీ ఆవరణలో నూతన గ్రామపంచాయతీ నిర్మాణానికి 32 లక్షలతో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి స్థానిక శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా నిర్వహించిన గ్రామసభ లో ఆయన మాట్లాడుతూ పంచాయతీ భవన నిర్మాణానికి సెంట్లు స్థలాన్ని విరాళంగా ఇచ్చిన మాజీ సర్పంచ్ రామ్ ప్రసాద్ సతీమణి అయిన మాజీ సర్పంచ్ అంబటి వెంకట అచ్చమ్మకి అభినందనలు తెలిపారు మండల వెంకటకృష్ణారావు సమితి అధ్యక్షులుగా అంబటి బ్రాహ్మణయ్య సర్పంచిగా ఉన్న రోజుల్లో ఈ గ్రామంలో రాష్ట్రంలో మొట్టమొదటి బలహీన వర్గాల కాలనీ బ్రహ్మానందపురం నిర్మాణం జరిగిందని గుర్తు చేసుకున్నారు. ఒక్క పట్ల వారి పాలెం సర్పంచ్ అంబటి శ్యాంప్రసాద్ ఇతర అంశాల కంటే గ్రామ అభివృద్ధి పైనే శ్రద్ధ ఆసక్తి చూపుతారని ప్రశంసించారు శ్యాంప్రసాద్ గ్రామ అభివృద్ధి కోసం కోరి ప్రతి అభివృద్ధి పనికి తన సంపూర్ణ సహకారం అందిస్తున్నట్లు తెలిపారు ఇప్పటికే కూటమి ప్రభుత్వం ద్వారా 37 లక్షలతో ఐదు రోడ్డు నిర్మించినట్లు తెలియజేసినారు త్వరలో మరికొన్ని రోడ్లు మంజూరు చేస్తామని తెలిపారు అనంతరం రైతన్న మీకోసం కార్యక్రమం సందర్భంగా కరపత్రాలను ఆవిష్కరించారు ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు కూటమి నాయకులు విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేసినారు.

## గోద్రేజ్ జెర్సీ ఇండియా లాక్టోగ్రాఫ్ ఫైండింగ్స్ విడుదల




**విజయవాడ, మేజర్ న్యూస్ :** దేశవ్యాప్తంగా పాల వినియోగ విధానాలు, సందర్భాలు, ప్రేరణలు ఎలా అభివృద్ధి చెందుతున్నాయో తెలుసుకునేందుకు చేసిన అధ్యయనం 'గోద్రేజ్ జెర్సీ ఇండియా లాక్టోగ్రాఫ్ ఫైండింగ్స్ ఆర్థిక సంవత్సరం 25-26'ను గోద్రేజ్ జెర్సీ ఆవిష్కరించింది. దేశవ్యాప్తంగా ఎనిమిది కీలక నగరాల్లో నిర్వహించిన ఈ పరిశోధన, కొత్త జీవనశైలి ఎంపికలకు అనుగుణంగా పాలు రోజువారీ దినచర్యలలో ఎలా కలిసిపోతాయో వెల్లడించింది. దక్షిణ భారతీయులలో 48 శాతం మంది ఎక్కువ సార్లు ఫ్లేవర్డ్ పాలను తాగుతుంటే, మరో 50 శాతం మంది అప్పుడప్పుడు దీనిని తాగుతున్నారు. బాదం పాలు, ఇలాంటి రకాలు ప్రత్యేక సందర్భాలకు మాత్రమే పరిమితం కాకుండా రోజువారీ వినియోగంలో భాగంగా మారాయని సూచిస్తుంది. గోద్రేజ్ జెర్సీ మార్కెటింగ్ హెడ్ శాంతను రాజ్ ఈ అధ్యయనంపై వ్యాఖ్యానిస్తూ, "ఈ అధ్యయనం పాల వినియోగం పరంగా మార్పు లేదని, కాకపోతే దాని వినియోగ తీరు మారుతోందని స్పష్టంగా సూచిస్తుంది. పరిణామం రెండింటినీ డేటా వారసత్వం ప్రతిబింబిస్తుంది. గోద్రేజ్ జెర్సీ వంటి బ్రాండ్‌కు, ఇది ఒక బాధ్యత, అవకాశం రెండూ. రుచి, సౌలభ్యం, పోషకాహారం మధ్య ఎన్నుకోవలసిన ఇబ్బంది వినియోగదారులకు లేదని నిర్ధారించడమే మా లక్ష్యం" అని అన్నారు.

## గుడ్లవల్లేరులో అంగన్వాడీ సహాయకురాలు పోస్టులకు దరఖాస్తులు

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ నవంబరు 26 :** సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకం కార్యాలయము గుడివాడ, ఐ సి డి యస్ ప్రాజెక్టు గుడివాడ పరిధి గుడ్లవల్లేరు మండలంలోని 3 అంగన్వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న అంగన్వాడీ సహాయకురాలు పోస్టులకు దరఖాస్తులు కోరబడుచున్నవని గుడివాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి ఎం.పద్మావతి ఒక ప్రకటనలో తెలిపారు. గుడ్లవల్లేరు మండలంలో ఖాళీగా వున్న అంగన్వాడీ సహాయకురాలు పోస్టులు గుడ్లవల్లేరు-2 (0616090) అంగన్వాడీ కేంద్రం బిసి-బి కేటగిరికి, గుడ్లవల్లేరు-4 (0616092) ఎస్ సి-2(మాల) కేటగిరీకి, గుడ్లవల్లేరు-10 (0616123) జనరల్ కేటగిరీకి రిజర్వు చేయబడినవని తెలిపారు. సహాయకురాలు పోస్టులకు విద్యార్హతలు10 వ తరగతి ఖచ్చితముగా పాసై ఉండవలెనని, వయస్సు 01.07.2025 నాటికి 21 సంవత్సరములు నిండి 35 సంవత్సరముల లోపు ఉండవలెనని సిడిపిఓ తెలిపారు. దరఖాస్తులు ఐ సి డి యస్ ప్రాజెక్టు గుడివాడ, ఎమ్మార్వో కార్యాలయం దగ్గర, గుడివాడ, కృష్ణా జిల్లా పిన్ కోడ్- 521301 చిరునామాకు పంపాలని, దరఖాస్తుల స్వీకరణ ఆఖరు తేదీ 06.12.2025 సాయంత్రం 5 గంటల వరకు తీసుకొనబడునని తెలిపారు. 1) మహిళా అభ్యర్థుల వివాహితులు, స్థానికురాలై ఉండవలెను, 2) విద్య ధృవ పత్రము, 3) కుల ధృవ పత్రము 4) ఆధార్ కార్డు లేదా రేషన్ కార్డు 5) రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు 6) జిరాక్స్ కాపీలపై గెజిటెడ్ సంతకం కావలెను 7) అసంపూర్తిగా ఉన్న దరఖాస్తులు స్వీకరించబడవు అని సిడిపిఓ ఎం. పద్మావతి ప్రకటించారు.

## రైతన్న మీకోసం లో పాల్గొన్న టీడీపీ శ్రేణులు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** జి.కొండూరు మండలం, మునగపాడులో జరిగింది..నాయకులు అధికారులు రైతులతో కలిసి మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతన్న మీకోసం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు రైతులతో కలిసి తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ పథకాల గురించి వివరిస్తూ, రైతులకు ఈ ప్రభుత్వం అన్నివేళలా అందుబాటులో ఉంటుందని తెలియజేశారుఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జి.కొండూరు మండల పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి లంకా నాగేశ్వరరావు (నాని) మైలవరం మార్కెట్ మాజీ చైర్మన్ ఉయ్యూరు వెంకట నరసింహారావు, బీసీ నాయకులు బుర్సు శివ గ్రామ తెలుగుదేశం అధ్యక్షులు చిట్టెం వెంకటేశ్వరరావు, జనసేన అధ్యక్షుడు కొనా రామకృష్ణ, పలువురు రైతులు మునగపాడు గ్రామ టీడీపీ అధ్యక్షులు చిట్టెం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ అమలు దినోత్సవం వేడుకలు



**పామర్రు మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ అంశాలను కుల, మత, రాజకీయాలకు అతీతంగా పాలకులు, అధికారులు అమలు జరపాలని, అప్పుడే సమాజంలో అసమానతలు పోయి మంచి సమాజం నిర్మితం కాగలదని ప్రముఖ న్యాయవాది, అంబేద్కర్ ఆశయాల సామాజికకర్త పులి శ్రీనివాసరావు పేర్కొన్నారు. పామర్రు లో బుధవారం భారత రాజ్యాంగం అమలు దినోత్సవాన్ని అంబేద్కర్ అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీనివాసరావు అంబేద్కర్ విగ్రహానికి, అనంతరం ఆయన కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ అభిమానసంఘ ప్రతినిధి నందెపు నాంచారయ్య అధ్యక్షతన జరిగిన ఈ సభ లో మానవత సంస్థ రీజయన్ చైర్మన్ పి.ఎం.ఎస్.ప్రసాద్, కళా పరిషత్ ప్రెసిడెంట్ ఎన్. త్రివిక్రమరావు(ఎన్టీఆర్), జంపుల కోటేశ్వరరావు, టీడీపీ మైనారిటీ నేత మహ్మద్ ఇస్మాయిల్, అంబేద్కర్ సంఘ ప్రతినిధులు మద్దాల అశ్విని, మువ్వల అన్వేష్, పంతగాని సురేష్ తదితరులు పాల్గొని అంబేద్కర్ కు నివాళులు అర్పించి రాజ్యాంగ అంశాలను పూర్తి స్థాయిలో పాలకులు అమలు జరిగేలా చూడాలని కోరారు.

### పామర్రు మార్కెట్ కమిటీ కార్యాలయంలో..



**పామర్రు మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పామర్రు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ జన్ను శోభన్ బాబు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. హమారా సమ్విధాన్, హమారా స్వాభిమాన్ నినాదంతో భారత రాజ్యాంగం ప్రస్తావన చేశారు. ఈ సందర్భంగా సిబ్బందితో కలసి ప్రతిజ్ఞ చేసి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి శివరామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

### పామర్రు వైసీపీ కార్యాలయంలో ...



**పామర్రు మేజర్ న్యూస్ :** న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాలను అందిస్తూ రూపొందించబడి 1949 నవంబరు 26న ఆమోదించబడిన భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పామర్రు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ ఆదేశాల మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పామర్రు సెంటర్‌లో నాలుగు రోడ్ల మధ్య ఉన్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


### నున్న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో..



**విజయవాడ రూరల్, మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ 76వ దినోత్సవ వేడుకలను నున్న గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గన్నవరం నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ మంద వేణు మాదిగ మాట్లాడుతూ 75 సంవత్సరాల నుండి రాజ్యాంగం అమలులో ఉన్న దళిత వర్గాలు పూర్తిగా రాజ్యాంగఫలాలను అందుకోవడంలో వెనుకబడిపోయారని అందుకు పాలకులకు చిత్తశుద్ధి లేకపోవడమే కారణమని అన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తగరం విజయకుమార్ మాదిగ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో విహెచ్పీఎస్ కృష్ణా జిల్లా అధికార ప్రతినిధి పచ్చి గళ్ళ భాస్కర్, ఎమ్మార్పీఎస్ నున్న గ్రామ అధ్యక్షులు పత్తిపాటి బుచ్చియ్యా మాదిగ, పంచాయతీ వార్డు సభ్యులు ప్రత్తిపాటి సుందరయ్య, వివిధ పార్టీలకు చెందిన నాయకులు కలపాల అబ్రహం, జూనపూడి కృష్ణ, మాజీ ఎంపీటీసీ తగరం గాబ్రీయులు, తగరం శిఖమణి మరి ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రెడాయ్ ప్రాపర్టీ షోకు హాజరవ్వండి..

## ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆహ్వానం



**విజయవాడ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగాన్ని పరుగులు తీయించేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంస్కరణలు తీసుకొచ్చారని ద కాన్ఫెడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా(క్రెడాయ్) విజయవాడ చాప్టర్ చైర్మన్ సి. సతీష్ బాబు, అధ్యక్షులు జీవీఎస్ఆర్ మోహన్ రావు, కార్యదర్శి కె. రఘురామ్ అన్నారు. బుధవారం వారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును విజయవాడ పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివనాథ్(చిన్ని)తో కలిసి పలు అంశాలపై చర్చించారు. ముఖ్యంగా 2026 జనవరి లో జరగబోయే 2026- క్రెడాయ్ ప్రాపర్టీ షోకు ముఖ్యమంత్రి హాజరు కావాలని ఆహ్వానించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత సీఎం చంద్రబాబు నేతృత్వంలో తీసుకున్న నిర్ణయాలు రియల్ ఎస్టేట్ రంగాన్ని ప్రోత్సహించేలా ఉన్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డబుల్ ఇంజన్ సర్కారుగా నిర్మాణ రంగాన్ని పరుగులు తీయిస్తున్నాయని ప్రశంసించారు. రాష్ట్రానికి పెట్టుబడులు రావడం వల్ల నిర్మాణ రంగం కూడా వృద్ధి చెందుతోందన్నారు. జనవరిలో నిర్వహించే క్రెడాయ్ ప్రాపర్టీ షో ద్వారా ప్రజలకు రియల్ ఎస్టేట్ రంగంపై విస్తృత అవగాహన పెంపొందించాలనే ఆలోచనతో నిర్వహిస్తున్నామని తెలిపారు. తద్వారా ప్రజలు పెట్టే పెట్టుబడిలో ప్రతి రూపాయి సద్వినియోగమవుతుందని వివరించారు. విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని సహకారంతో ప్రాపర్టీ షోను విజయవంతం చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో క్రెడాయ్ విజయవాడ చాప్టర్ ఉపాధ్యక్షుడు బి. పవన్, సభ్యులు పి. శ్రీనివాస్ రాజు తదితరులు ఉన్నారు. క్రెడాయ్ ప్రాపర్టీ షోకు హాజరవ్వాలనే అభ్యర్థనపై ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. తప్పకుండా హాజరవుతానని హామీ ఇచ్చారు.

# ప్రజల కోసమే ప్రజా దర్బార్ : గద్దె క్రాంతి కుమార్





**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా వినడం, వెంటనే పరిష్కార మార్గాలు చూపడం ప్రజా దర్బార్ లక్ష్యమని ప్రజల కోసమే ప్రజా ధర్బార్ అని టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్ తెలిపారు. బుధవారం ఉదయం 15వ డివిజన్ రామలింగేశ్వర నగర్‌లో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్ పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా గద్దె క్రాంతి కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి వినతిని ఓపికగా విని, సంబంధిత అధికారులకు వెంటనే సమాచారాన్ని చేరవేసి పరిష్కరించేందుకే ప్రజా ధర్బార్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలుకి అవసరమైన పింఛన్లు, రేషన్, హౌసింగ్, రేషన్ కార్డుల కొరకు వినతులు వస్తున్నాయని గద్దె క్రాంతి చెప్పారు. ఇలాంటి దర్బార్‌లు ప్రతి డివిజన్‌లో నిర్వహించి ప్రజాదరణ కలిగిన వ్యవస్థగా మారుస్తామన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా సాగుతోందని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ 15వ డివిజన్ అధ్యక్షులు సింగశెట్టి రమేష్ ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యువనాయకులు గద్దె క్రాంతికుమార్ విచ్చేసి పేదల సమస్యలను విన్నారు. ఈ ప్రజాదర్బారులో కోక్షట్టర్ నిమ్మల హేమ, తోట లక్ష్మి ప్రసన్న, సెక్రటరీ సట్టు శ్రీను, మైనారిటీ సెల్ అబ్దుల్ మతీన్, చిన్నం ఈశ్వరరరావు, జనరల్ సెక్రటరీ చిన్నం సరోజిని, వైస్ ప్రెసిడెంట్ కంటిపూడి శేషుబాబు(బాబి), జనసేన పార్టీ 15వ డివిజన్ అధ్యక్షులు గాదిరెడ్డి అమ్ములు, గుణ్ణం రఘునాథ్, రాయపురెడ్డి మౌలిసాయి, ముద్దినేని వంశీనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి ఎన్నారైలు ముందుకు రావాలి

### ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే యార్లగడ్డ

### దాతల సాయంతో నిర్మించిన పంచాయతీ కార్యాలయం ప్రారంభం



**గన్నవరం, నవంబర్ 26, మేజర్ న్యూస్ :** విదేశాల్లో స్థిరపడిన తెలుగువారు తాము పుట్టిన గ్రామాల అభివృద్ధికి సహకరించాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పిలుపునిచ్చారు. గన్నవరం మండలం బిబి.గూడెం గ్రామంలో రూ. 55 లక్షల వ్యయంతో దాతల సహకారంతో నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాన్ని బుధవారం ఉదయం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ ప్రభుత్వ నిధులతో గ్రామాల అభివృద్ధికి నిధుల కొరత వల్ల జాప్యం జరుగుతుందని దీన్ని నివారించేందుకు ఎన్నారైలు తమ సంపాదనలో కొంత భాగాన్ని స్వంత గ్రామాల అభివృద్ధికి వెచ్చించాలని సూచించారు. గన్నవరం నియోజకవర్గంలోని 84 గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో యువకులు విదేశాల్లో స్థిరపడ్డారని వారిలో ప్రతి ఒక్కరూ కనీసం వెయ్యి డాలర్ల చొప్పున ఇచ్చినా గన్నవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి పరంగా దేశంలోనే మొదటి స్థానంలో నిలపవచ్చని అభిప్రాయపడ్డారు. గతంలో వైద్యశాలలు, విద్యాసంస్థలు దాతల సాయంతోనే నడిచేవని గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వాలు వచ్చిన కొత్తలో దాతలు ఇచ్చిన భూముల్లోనే ప్రభుత్వ భవనాలు నిర్మించేవారని తెలిపారు. కొందరు కుటుంబ సభ్యులు కన్నా డబ్బును ఎక్కువగా ప్రేమిస్తున్నారని ఈ పద్ధతి సరికాదన్నారు. బిబి.గూడెం గ్రామస్తులను ఆదర్శంగా తీసుకొని దాతలు ముందుకు వచ్చి గ్రామాల అభివృద్ధిలో పాలుపంచు కోవాలని కోరారు. గ్రామంలో పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణ స్థల దాతలు కాట్రగడ్డ వెంకట నారాయణ, వేమూరి గోపాలరావు కుటుంబ సభ్యులను, భవన నిర్మాణానికి రూ. 25 లక్షలు విరాళంగా ఇచ్చిన డాక్టర్ బోయపాటి రాజేంద్ర లక్ష్మీ ప్రసాద్, రూ.పది లక్షల విరాళం ఇచ్చిన నాగళ్ళ విజయలక్ష్మి (పద్మావతి ), రూ. 3లక్షల చొప్పున విరాళం ఇచ్చిన మాజీ సర్పంచ్ బోయపాటి బసవపూర్ణయ్య (నల్ల బాబు), పిఎసిఎస్ అధ్యక్షులు బోయపాటి బుల్లయ్యలను ఈసందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రావు అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొమ్మరాజు సుధీర్, గ్రామ సర్పంచ్ దొప్పలపూడి జయలక్ష్మి, ఎంపీటీసీ మోరం నాగరాణి, ఏ.ఎం.సీ మాజీ చైర్మన్ కోటగిరి వరప్రసాద్, మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసిమోహన్, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబు, జనసేన నాయకులు చిమట రవివర్మ, సురేంద్ర, టిడిపి నాయకులు పడమట రంగారావు, పోలవరపు శ్రీనివాస్, కంచర్ల సూర్యప్రకాష్, మేడేపల్లి రమ, యనమదల సతీష్, కాట్రు రమేష్, మాచినేని సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# సమాన హక్కులు కల్పించిన రాజ్యాంగం ఆమోదం పొందిన రోజు కూటమి నాయకులు



జి.కొండూరు మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నేడు మైలవరం లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం రాజ్యాంగ విశిష్టతను గొప్పతనాన్ని తెలియజేసిన ఏపీ లైవ్ స్టాక్ డైరెక్టర్ దొండపాటి విజయ్ కుమార్. గతంలో భూస్వాములు, పన్ను చెల్లింపు దారులు, పదవ తరగతి చదువుకున్న వారికి మాత్రమే ఓటు హక్కు ఉండేది కానీ రాజ్యాంగం ఆమోదింపబడిన తర్వాత 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క భారతీయుడు ఓటు హక్కు వినియోగించుకునేలా రాజ్యాంగం రచించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. గత ప్రభుత్వం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగానికి తూట్లు పొడిస్తే యువగళం పాదయాత్రలో నారా లోకేష్ ని ఎక్కడికక్కడ అడ్డుకునే ప్రయత్నం చేస్తే రాజ్యాంగాన్ని తన చేతిలో పెట్టుకొని ప్రతి ఒక్క చట్టం గురించి అప్పటి నిరంకుశ పాలకులకు సమాధానం చెబుతూ నిర్విరామంగా రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేసిన నారా లోకేష్ రాజ్యాంగ గొప్పతనాన్ని అప్పటి పాలకులకు తెలియజేసి వారిని చైతన్యపరిచారని వెల్లడించారు. ఈ యొక్క కార్యక్రమంలో సర్పంచ్ మంజు భార్గవి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జోనిబోయిన గోపాలస్వామి, మైలవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు లంకా లితీష్, దూరు బాలకృష్ణ, చారుగుండ్ల ప్రసాద్, నంబూరి శ్యామ్, కోడిరెక్కల వెంకయ్య, నందేటి భార్గవ్,సగ్గుర్తి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఉపరాష్ట్రపతి చేతుల మీదుగా పాల సొసైటీ అధ్యక్షులకు ఘన సన్మానం



జి.కొండూరు మేజర్ న్యూస్ : మండలంలోని కుంటముక్కల గ్రామం, కోదూరు గ్రామాలకు చెందిన పాల సొసైటీ అధ్యక్షులకు ఘన సన్మానం పాల విప్లవ పితామహుడు డాక్టర్ వర్గీస్ కురియన జయంతి, జాతీయ పాల దినోత్సవం సందర్భంగా వీరవల్లి మిల్క్ ప్రాజెక్టులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కృష్ణాజిల్లాలో 25 వసంతాలు పూర్తి చేసుకున్న మిల్క్ సొసైటీ అధ్యక్షులుకు సన్మాన కార్యక్రమంలో భాగంగా జి కొండూరు మండలం కుంటముక్కల, కోదూరు పాల కేంద్రం అధ్యక్షులు లంక రామకృష్ణ వరప్రసాద్, గుడిపూడి సాంబశివరావు లకు, కృష్ణా జిల్లా మిల్క్ యూనియన్ అధ్యక్షులు చలసాని ఆంజనేయులు ఆధ్వర్యంలో వీరవల్లి మిల్క్ ప్రాజెక్టులో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు చే సన్మానించడమైనది,

## బూత్ బలోపేత ప్రచారంలో ఐడీసీ డైరెక్టర్



జి.కొండూరు మేజర్ న్యూస్ : ఎన్టీఆర్ జిల్లా రాష్ట్ర తెలుగు దేశం పార్టీ ఆదేశాను సారం బూత్ బలోపేత ప్రచార కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గం నందిగామ మండలం చెర్వు కొమ్ము పాలెం గ్రామ పరిధిలోని బూత్ నంబర్ 58లో జరిగిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని రాష్ట్ర పార్టీ అబ్జర్వర్ గా నియమించగా పాల్గొన్నారు, ఈ సమావేశంలో 58 వ బూత్‌లో గత ఎన్నికల్లో తక్కువ మెజారిటీ రావడం పై విశ్లేషణ చేసి బూత్ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు, ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్ కన్వీనర్లు పాల్గొని, తదనంతరం 58 బూత్ లో సంక్షేమ పథకాల గురించి వివరించారు.

## బాలాంబ తల్లిని దర్శించుకున్న యార్లగడ్డ..



గన్నవరం(ఉంగుటూరు), నవంబర్ 26, మేజర్ న్యూస్ : ఉంగుటూరు మండలం మానికొండ గ్రామంలోని బాలాంబ తల్లి అమ్మవారి ఆలయంలో ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం ఆలయ 44 వ వార్షికోత్సవ సందర్భంగా ఆలయానికి వచ్చిన యార్లగడ్డ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు యార్లగడ్డ కు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఎమ్మెల్యే వెంట మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, కొలుసు రవీంద్ర, గన్నవరం ఏఎంసి ఉపాధ్యక్షులు కొండేటి వెంకటేశ్వరరావు, తెలుగు రైతు జిల్లా నాయకులు మొవ్వ వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులకు కుందేటి చంద్రశేఖర్, ఆరికట్ల రవికుమార్, ఎడ్లపల్లి సాయిబాబు, బెజవాడ నాగేశ్వరరావు, షేక్ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.



## క్రిష్ణా కోపరేటివ్ బ్యాంక్, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి భూమి పూజ

నాగాయలంక నవం బర్ 26 మేజర్ న్యూస్ : నాగాయలంక గ్రా మంలో నూతనంగా నిర్మించు కృష్ణ కో-ఆపరేటివ్ బ్యాంకు కాం ప్లెక్స్ నిర్మాణానికి అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ద ప్రసాద్ కృష్ణాజిల్లా సహకార బ్యాంక్ చైర్మన్, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, నెట్టెం. రఘురాం శంకుస్థాపన, భూమి పూజ కార్యక్రమం నాగాయలంక గ్రామంలోని పాత గవర్నమెంట్ హాస్పటల్ ఆవరణ ఎదురుగా ఉన్న బ్యాంకు ఆధీనంలో ఉన్న ఖాళీ ప్రదేశంలో శంకుస్థాపన కార్యక్రమం గావించారు. అనంతరం వేద మంత్రోచ్ఛరణముల మధ్య నాగాయలంక కృష్ణ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ముమ్మా రెడ్డి శ్రీను కృష్ణ కోపరేటివ్ బ్యాంక్ సీఈవో, బ్యాంక్ సెక్రటరీ మధుతో కలిసి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. శంకుస్థాపన కార్యక్రమానికి ఉమ్మడి కూటమి ప్రభుత్వం నాయకులు గ్రామ కమిటీ పెద్దలు, మండల తాసిల్దార్ సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్ నాగాయలంక గ్రామపంచాయతీ కార్యనిర్వాహణాధికారి పవన్ కుమార్ పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వల్లే మన రాజ్యాంగానికి కీర్తి..

### ఎంపీపీ గరుడ ప్రసాద్



కృత్తివెన్ను నవంబర్ 26 మేజర్ న్యూస్ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వల్లే మన రాజ్యాంగానికి అపరిమితమైన కీర్తితో పాటు ప్రజాస్వామ్యం దేశంగా ఆవిర్భవించిందని ఎంపీపీ కూనసాని గరుడ ప్రసాద్ తెలిపారు. 76వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గరుడ ప్రసాద్ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశం ఇంత పెద్ద ప్రజాస్వామ్య దేశంగా ఆవిర్భవించడానికి ప్రధాన కారణం మన రాజ్యాంగమేనని అలాంటి రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని ప్రతి ఒక్కరు స్మరించుకోవాలన్నారు. వెనుకబడిన వర్గాలతో పాటు మహిళలకు కర్షకులకు కార్మికులకు తదితర వర్గాల వారికి రాజ్యాంగంలో పెద్దపీట వేసిన అంబేద్కర్ కు అందరు ఘన నివాళులు అర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జె శ్రీనివాస్, డిప్యూటీ ఎంపీడీవో ఎం శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ వై కె బాబు, జూనియర్ అసిస్టెంట్ కె సందీప్ తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి యాదవరెడ్డి కొండ, తెలుగుదేశం పార్టీ పంచాయతీ కన్వీనర్ కూనసాని శ్రీనివాస్, వైసిపి నాయకులు కె వాసు, జై భీమ్ ఆర్మీ మండల అధ్యక్షుడు కాలభత్తుల హేమాచలం, సాదే రాజు, తదితరులు పాల్గొన్నారు.

## రైతును రాజుగా చేయటమే ప్రభుత్వం లక్ష్యం



పామర్రు మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతన్న మీకోసం వారోత్స వాలలో భాగంగా పామర్రులోని రైతు సేవ కేంద్రం - 2 పరిధిలో గల ఇంటింటికి తిరిగి రైతులకు అందిస్తున్న సదుపాయాలను వివరించారు. పామర్రు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జన్ను శోభన్ బాబు రైతులను కలిసి ధాన్యం కోతలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాటుచేసిన సదుపాయాలు, ప్రభుత్వం అందిస్తున్న వివిధ ప్రోత్సాహక సంక్షేమ పథకాలను వివరించారు. అలాగే మార్కెట్ కమిటీలో రైతుబంధు పథకం కింద ధాన్యం నిలువ చేసుకొని రుణ సదుపాయం పొందవచ్చునని తెలిపారు. ఈ సందర్భంగా ప్రచార కరపత్రాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి శివరామకృష్ణ, సూపర్ వైజర్ ప్రియాంక దేవి, మార్కెట్ కమిటీ సిబ్బంది, రైతు సేవా కేంద్రం -2 సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన పెరిక కార్పొరేషన్ చైర్మన్ బద్రి



పమిడిముక్కల మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వీరంకిలాకు గ్రామంలో రాష్ట్ర పెరిక కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన వనపర్తి వీరభద్రరావు (బద్రి ) పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన సంఘ నాయకులతో కలిసి ఎమ్మెల్యేను సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో పెరిక సాధికారిత కమిటీ సభ్యులు కందిమళ్ళ సుబ్రహ్మణ్యేశ్వర రావు,సుంకర ప్రవీణ్, తాతాజీ, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## పుల్లూరులో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన కూటమి నాయకులు



జి.కొండూరు మేజర్ న్యూస్ : మైలవరం మండలం పుల్లూరు గ్రామంలో మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ ఆదేశాలతోరైతుల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడేది కూటమి ప్రభుత్వం.., చంద్రబాబు నాయుడు గారే నని, పుల్లూరు టీడీపీ నాయకులు వజ్రాల కుమార్ రెడ్డి పిఏసిఎస్ చైర్మన్, సురేష్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు జె.గోపాలస్వామి అన్నారు. బుధవారం మైలవరం మండలంలోని పుల్లూరు గ్రామంలో పుల్లూరు సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల పార్టీ నాయకులతో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ రైతులు పండించిన చివరి ధాన్యపు గింజవరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకున్న రైతులందరికీ సరైన గిట్టుబాటు ధర ఇవ్వటంతో పాటు, రైతుకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా.. పంటను అమ్ముకునేందుకు అన్ని సౌకర్యాలు కల్పించామని, తూకంలో పారదర్శకత, సకాలంలో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటామని, రైతుకు లాభం చేకూర్చే విధంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారుఈ యొక్క కార్యక్రమంలోకూటమి పార్టీ నాయకులు, వ్యవసాయ అధికారులు, గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మండలి వెంకటకృష్ణారావు శతజయంతి



కోదూరు మేజర్ న్యూస్ : కోదూరు మండలం మాచవరం వంతెన సెంటర్లో బుధవారం మండలి వెంకట కృష్ణారావు శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిరాటి రామ్మోహన్ రావు, మండలి వెంకటకృష్ణారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. కూటమి నాయకులు మండలి అభిమానులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం



మచిలీపట్నం మేజర్ న్యూస్ : రైతు సంక్షేమానికే కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని అదే ప్రభుత్వ లక్ష్యమని కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ అన్నారు. 48 గంటల్లో ధాన్య రుసుము రైతుల ఖాతాల్లోకి జమ చేయడం సామాన్యమైన విషయం కాదన్నారు. కానూరు గ్రామంలో రైతన్నా మీకోసం వారోత్సవాల సందర్భంగా మంగళవారం ఇంటింటికి తిరుగుతూ రైతులతో ఆయన మాట్లాడారు. "గోపు" మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం కింద 2 విడతల్లో 46.86 లక్షలు రైతు కుటుంబాలకు 6,310 కోట్లు అందజేశామని తెలిపారు. ఒక్కొక్కరికి 14 వేలు ఇచ్చామన్నారు. సూపర్ సిక్స్ హామీలలో ప్రతి హామీని అమల్లోకి తెచ్చామని, రైతుల వద్ద నుంచి ధాన్యం సేకరణ చేసిన 48 గంటల్లోనే వారి ఖాతాలలో సొమ్మును జమ చేయడం కూటమి ప్రభుత్వంకే సాధ్యమైందని పేర్కొన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా ఉంచేందుకు ప్రభుత్వం ఆధునిక సాంకేతికతను ప్రోత్సహిస్తూ, డ్రిప్ ఇరిగేషన్‌పై సబ్సిడీ కల్పిస్తున్నదని ఆయన తెలిపారు. బిందు సేద్యంతో ఖర్చు తగ్గి దిగుబడి పెరుగుతుందని రైతులకు అవగాహన కల్పించారు. అధికంగా రసాయనాలు వాడకుండా ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించడం వల్ల ఆరోగ్యకరమైన పంటలు లభిస్తాయని చెప్పారు. డ్రోన్ల వినియోగం, యాంత్రికరణ, భూసార పరీక్షలు వంటి ఆధునాతన పద్ధతులపై రైతులు అవగాహన పెంచుకోవాలని కోరారు. సంక్షేమ పథకాలను సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ శ్రీహరి వీఆర్వో సుబ్బయ్య దాసు, దివి మహేష్, గోపు వెంకటరమణ సిద్దిరెడ్డి పాండురంగారావు, బోట్ల రాజేష్, మాదబోయిన వెంకటాచలం సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య భారత రాజ్యాంగం



మచిలీపట్నం మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45వ డివిజన్ సచివాలయంలో బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్, పి. వి. ఫణి కుమార్, సచివాలయ సిబ్బంది స్వర్గీయ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, స్వర్గీయ అంబేద్కర్ చిత్రపటం ఎదుట భారత రాజ్యాంగం విలువలను, గౌరవాన్ని పెంచుతూ నడుచుకుంటామని ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పి.వి.ఫణి కుమార్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నాయకత్వంలో రచించబడిన భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజ్యాంగమని, అందులోని సామాజిక న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి మూల విలువలు దేశ అభివృద్ధికి మార్గదర్శకాలని పేర్కొన్నారు. రాజ్యాంగ రూపకర్తలు చూపిన దారిలో ప్రతి పౌరుడు నడవాలని, రాజ్యాంగ పరిరక్షణ ప్రతి భారతీయుని బాధ్యత అని తెలిపారు. అంబేద్కర్ సేవలు శాశ్వతంగా స్మరణీయమని ఫణి కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో 45 డివిజన్ తెలుగుదేశం పార్టీ నాయకులు, బత్తిన అగస్త్యేశ్వర రావు, గంజాల ప్రసాద్, జక్కాపూర్ణారావు, 45 డివిజన్ సచివాలయ అడ్మిన్, షేక్ అల్లాబక్షు తదితర సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చుక్కల భూములను రిలీజ్ చేయాలి



మచిలీపట్నం మేజర్ న్యూస్ : అపరిష్కృతంగా ఉన్న చుక్కల భూముల సమస్యను వెంటనే పరిష్కరించాలని శాసనసభ మాజీ సభాపతి టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూరగడ్డ వేద వ్యాస్ కోరారు. ఈ మేరకు ఆయన బుధవారం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ని కలుసుకొని 22 ఎ భూముల సమస్య తీవ్రత గురించి వివరించారు. జిల్లాలో గత 50 సం.లుగా ఈ సమస్యను రైతులు ఎదుర్కొంటున్నారని అన్నారు. విభజన అనంతరం ఏర్పడిన కృష్ణాజిల్లాలోనే 18 వేల మంది రైతులు ఈ సమస్యను ఎదుర్కొంటున్నారని కలెక్టర్ కు వివరించారు. ఇందుకు సంబంధించి దాదాపు 12 వేల ఎకరాల పాసుబుక్కులను కూడా రుద్దు చేయడం జరిగింది అన్నారు. దీంతో సంబంధిత భూములకు రిజిస్ట్రేషన్లు కూడా నిలిచిపోవడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వ్యాస్ తెలిపారు. వెంటనే ఈ సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చొరవ చూపాలని తాను కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మరోసారి మాట్లాడ తానని అన్నారు. అలాగే జిల్లాకు సంబంధించిన మరికొన్ని సమస్యలను కూడా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా పెడన నియోజకవర్గం లో రెండవ పంట సాగుకు అనుమతి ఇవ్వకపోవడం వల్ల రైతుల పడుతున్న ఆవేదనను కూడా కలెక్టర్ దృష్టిలో పెట్టారు.

## కోటగుండం కాలువలో తూటు కాడ తొలగింపు



కోడూరు మేజర్ న్యూస్ : మండలంలోని ఊటగుండం కాలువలో తూట కాడ చెత్త తొలగింపు పనులను నీటి సంఘ సభ్యులు చేపట్టారు. నీటి సంఘం అధ్యక్షులు గంజాల సుందర్రావు బుధవారం పనులను పర్యవేక్షించారు. కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందని దిగువ ప్రాంత రైతులకు నీరు అందేలా కాలువల్లో పూడిక చెత్త తొలగిస్తున్నామని ఆయన తెలిపారు

## కూచిపూడిలో రాజ్యాంగ దినోత్సవం



మొవ్వ మేజర్ న్యూస్ : 76వ భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని కూచిపూడి- పెదపూడి సెంటర్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అత్యున్నత భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరు గౌరవించుకోవాల్సి ఉందని రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ భావజాల కమిటీ సభ్యులు కొప్పుల రాజేంద్ర, అన్నవరపు రవి, బండి సహదేవుడు, ధోని నాంచారయ్య, కూరపాటి బాలకృష్ణ, పాగోలు రమేష్ బాబు, దళిత గిరిజన హక్కుల పోరాట సమితి కృష్ణా జిల్లా అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మేధావులు మెచ్చిన రాజ్యాంగం

### కెయూలో ఘనంగా రాజ్యాంగ దివస్



మచిలీపట్నం మేజర్ న్యూస్ : పలు మతాలు, ప్రాంతాలు, భాషలు, కులాలతో కూడిన భారత దేశం డెబ్బై ఐదు సంవత్సరాలుగా ఒక్క తాటి పై నిలిచిందంటే ఆది రాజ్యాంగం గొప్పదనం అని పలువురు కొనియాడారు. కృష్ణా విశ్వవిద్యాలయం ఎన్ ఎస్ ఎస్ విభాగం ఆధ్వర్యములో నిర్వహించిన రాజ్యాంగ ఆమోద దినోత్సవ సభలో పలువురు అధికారులు పాల్గొని సందేశమిచ్చారు. రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు మాట్లాడుతూ బ్రిటీష్ వారి దాస్య శృంఖలాల నుండి విముక్తి పొందిన తర్వాత దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మేధావి డా. బిఆర్ అంబేద్కర్ అని పేర్కొన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష మాట్లాడుతూ ఆనాడు దేశానికి రాజ్యాంగం అందించే శక్తియుక్తులు డా బిఆర్ అంబేద్కర్ ఒక్కరికే ఉన్నాయని గుర్తించి ఆ బాధ్యతను అప్పగించారన్నారు. కైకలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల పొలిటికల్ సైన్స్ విభాగ అధిపతి డా. గోవాద వీర్రాజు భారత రాజ్యాంగం దాని విశిష్టత పై విశ్లేషణాత్మకంగా ప్రసంగించారు. ఎన్ ఎస్ ఎస్ విభాగం సమన్వయకర్త డాక్టర్ ఎం శ్రావణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాంబాబు, ఆచార్య మారుతి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ అధికారులు డా.సల్మా, డా. శాంతికృపా, దుర్గా ప్రసాద్, కవిత, డా. రవి, డా.శేషా రెడ్డి, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. తొలుత డా. బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## పంచాయతీరాజ్ కమీషనరేట్ కార్యాలయంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



చల్లపల్లి మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ కమీషనరేట్ కార్యాలయంలో బుధవారం జరిగిన రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమానికి చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి ఆహ్వానితురాలిగా పాల్గొన్నారు. స్వచ్ఛాంధ్ర అవార్డుల్లో రాష్ట్రస్థాయిలో ఉత్తమ పంచాయతీగా చల్లపల్లి గ్రామపంచాయతీ ఎంపికవగా, ముఖ్యమంత్రి చేతులమీదుగా గత నెలలో సర్పంచ్, ఈవోలు అవార్డు అందుకున్న సంగతి తెలిసిందే. రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమానికి రాష్ట్రంలో మూడు జిల్లాల నుంచీ పలు పం చాయతీల ఉత్తమ సర్పంచ్లను ఎంపికచేసి ఆహ్వానించగా, కృష్ణాజిల్లా నుంచీ ఎంపికైన ముగ్గురు సర్పం చ్లలో చల్లపల్లి సర్పంచ్ కృష్ణకుమారి ఒకరు. కృష్ణకుమారితోపాటు కేసరపల్లి, ఉరివి సర్పంచ్లు చేబ్రోలు లక్ష్మీమౌనిక, పంచకర్ల సురేష్లు కార్యక్రమంలో పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమ నిర్వహణలో భాగంగా నిర్ణీత సమయానికి ఆంధ్రప్రదేశ్ తరపున లైవ్లో రాజ్యాంగ పీఠికను సర్పంచ్లు చదివారు. అనంతరం భారత రాజ్యాంగంపై ప్రసంగ కార్యక్రమం జరుగ్గా, చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి భారత రాజ్యాంగంపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ సుధాకరరావు, అడిషనల్ కమీషన్ తదితర అధికారులు పాల్గొనగా, నోడల్ అధికారి వినోద్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.



## మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలు

నాగాయలంక నవంబర్ 26 మేజర్ న్యూస్ : నాగాయలంక గ్రామంలో గల మండల వెంకటకృష్ణారావు విగ్రహానికి కృష్ణాజిల్లా సహకార బ్యాంక్ చైర్మన్ ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురాం పూలమాలవేసి శ్రద్ధాంజలి కట్టించినారు మండలి వెంకటకృష్ణారావుతో చేసిన సేవలు ఎన్ని మార్లు చెప్పినా ఎన్నిసార్లు చెప్పినా చనివి తీరవని ఆ మహానుభావుడు చేసిన సేవా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు ఆ మహానుభావుడు ఆశయాలుకు అనుకూలం గా నడుచుకోవాలని కోరినారు వారి తనయుడైన మండలి. బుద్ధ ప్రసాద్ చేస్తున్న తెలుగు భాష కోసం ప్రజల కోసం మాతృభాష పైన మమకారము పైన ఉన్న అభిమానాన్ని కొనియాడినారు. ఆయనతో ఉన్న సన్నిహిత సంబంధాల పైన ఆయనకు ఉన్న ప్రజా సేవా కార్యక్రమాల పైన పట్టుదల గురించి తెలియజేసినారు. ఈ కార్యక్రమానికి, మండలి బుద్ధ ప్రసాద్ నాగాయలంక మార్కెటింగ్ యాడ్ చైర్మన్ కొల్లూరు వెంకటేశ్వరరావు కూటమి నాయకులు మండలి వెంకట కృష్ణారావు కమిటీ సభ్యులు డిస్ట్రిబూటర్ కమిటీ చైర్మన్ బండ్రెడ్డి. వెంకట మల్లికార్జున్ (చిన్నబాబు) మెండు లక్ష్మణ్ రావు బావ దేవరపల్లి సర్పంచ్ మండలి ఉదయ్ భాస్కర్ రేమాల వారి పాలెం వాస్తవ్యులు పేర్ల భీమేశ్వరరావు చందన సుబ్బారావు రేమాల బాబురావు తాడేపల్లి వెంకట పాపారావు ఈ ఊరి నాగార్జున మార్కెటింగ్ యాడ్ సభ్యులు ఉప్పల ప్రసాద్ తలశిల రాఘవరావు జనసేన నాయకులు బండ్రెడ్డి హరి ముమ్మారెడ్డి సురేష్ మాదివాడ అర్జున్ రావు భోగాది సతీష్ మండల విద్యాశాఖ అధికారి( రిటైర్డ్) తలసిల రామకృష్ణ భారతీయ జనతా పార్టీ మండల ప్రెసిడెంట్ గుడివాడ శివాజీ చెన్నగిరి లతా మోహన్ చిట్టా శ్రీనివాసరావు గుడివాక శివరావు తలశిల శివశంకర్ సబ్బినేని మహేష్ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేసినారు.

## రాష్ట్రస్థాయిలో సత్తాచాటిన చల్లపల్లి సుబ్బు తైక్వాండో విద్యార్థులు



చల్లపల్లి, మేజర్ న్యూస్ : ఈనెల 23, 24వ తేదీల్లో నంద్యాల జిల్లాలో జరిగిన 8వ ఏపీ స్టేట్ లెవెల్ స్పై మార్షల్ ఆర్ట్స్ చాంపియన్షిప్- 2025 పోటీల్లో చల్లపల్లి సుబ్బు తైక్వాండో వారియర్స్ అకాడమీకి చెందిన 24 మంది విద్యార్థులు సత్తాచాటారు. పోటీల్లో సుమారు 500 మంది పాల్గొనగా, చల్లపల్లికి చెందిన సుబ్బు తైక్వాండో వారియర్స్ అకాడమీ విద్యార్థులు పతకాలు సాధించారు. అండర్ -11 లోబో విభాగంలో రెండు బంగారు పతకాలు, ఐదు కాంస్య పతకాలు, 8 రజిత పతకాలు, అండర్- 18 లోబో విభాగంలో మూడు బంగారు పతకాలు, ఒక కాంస్య పతకం, ఒక రజిత పతకం సాధించారు. కట విభాగంలో అండర్ 18 ఏరో స్పై గ్రూపులో మూడు బంగారు పతకాలు, ఏరో స్పై మిక్స్ డబల్ విభాగంలో రెండు బంగారు పతకాలు సాధించగా, అండర్ 14 విభాగంలో రెండు కాంస్య పతకాలు సాధించారు. కృ ష్ణాజిల్లా స్పై ప్రెసిడెంట్ మాస్టర్ పి. ఈశ్వర్, కార్యదర్శి మాస్టర్ పి. విశ్వలు విద్యార్థులను, కోచ్ మాస్టర్ కె.సుబ్బు, కె.జాహ్నవిలను అభినందించారు. ఇలాంటి విజయాలు మరెన్నో సాధించాలని విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

# రాజ్యాంగ నిర్మాతలు అందరికీ సమానత్వం, సామ్యవాదం, సౌభ్రాతృత్వం ఉండాలి

మచిలీపట్నం మేజర్ న్యూస్ : ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా మన భారతదేశం విరాజిల్లుతూ ఉందని, పటిష్టమైన మన రాజ్యాంగాన్ని తయారు చేసిన మహనీయులందరినీ స్మరించుకోవడం మన కర్తవ్యం అని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. బుధవారం ఉదయం నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశం మందిరంలో సంయుక్త కలెక్టర్ ఎం నవీన్ తో కలిసి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ భారత రాజ్యాంగ ప్రస్తావనను చదివి అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలోజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, 1949 నవంబర్ 26 వ తేదీన మన రాజ్యాంగాన్ని స్వీకరించినప్పటికీ 1950 సంవత్సరం జనవరి 26 వ తేదీన సర్వసత్తాక సంపూర్ణ రాజ్యాంగ మన దేశం అవతరించి రాజ్యాంగం అమలులోకి వచ్చిందన్నారు. మనకు స్వాతంత్రం లభించినప్పుడు ప్రపంచంలోని రాజకీయ నాయకులు మన దేశం 10 సం.లలో ప్రజాస్వామ్యం పడిపోతుందని అనుకున్నారన్నారు. నిజానికి దేశంలో అక్షరాస్యత లేకున్నా పటిష్టమైన రాజ్యాంగం వలన నిలబడిందన్నారు. స్వాతంత్రం లభించి 75 సంవత్సరాలు దాటినప్పటికీ గొప్ప ప్రజాస్వామ్య దేశంగా ప్రపంచంలోనే గుర్తింపు పొందిందన్నారు. రాజ్యాంగ నిర్మాతలు అందరికీ సమానత్వం, సామ్యవాదం, సౌభ్రాతృత్వం తదితర అంశాలతో ఉండాలని, భవిష్యత్తులో ఎదురయ్యే స పరిస్థితులను మస్యలను ముందుగానే లోతుగా ఆలోచించి, చర్చలు జరిపి ఎన్నో జాగ్రత్తలతో భారత రాజ్యాంగాన్ని బలిష్టంగా రూపొందించారన్నారు. మనతోపాటు స్వాతంత్రం పొందిన పాకిస్తాన్లో ప్రజాస్వామ్యం ఎక్కువ కాలం నిలబడలేదన్నారు. పౌరుల ప్రాథమిక హక్కులను పరిరక్షించ డానికి ఒక పెద్దపటిష్టమైన విధానాన్ని మన రాజ్యాంగంలో పొందుపరిచారన్నారు. ప్రజాస్వామ్యంలో పౌరులే ప్రభువులని స్పష్టం చేస్తూ రాజ్యాంగాన్ని రూపొందించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు రాజేంద్రప్రసాద్, పండిట్ జవహర్లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, అల్లాడి కృష్ణ స్వామి అయ్యంగార్, బి.ఎన్.రావు వంటి మహనీయులను స్మరించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాజ్యాంగం లోని మన ప్రాథమిక హక్కులు విధులు తదితర కనీస విషయాలను విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు ఆ దిశగా దృష్టి సారించాలన్నారు. జీవితం చాలా పెద్దదని పాఠ్యపుస్తకాలు బాగా చదివితే జీవితంలో విజయం సాధించవచ్చనీ విద్యార్థులకు ఉద్బోధించారు. పోటీ పరీక్షల్లో బాగా రాణించాలంటే విషయం పైన పట్టు ఉండాలని, తెలిసిన వ్యక్తుల గురించి సొంతంగా తెలుగులో గాని ఆంగ్లంలో గాని బాగా వ్యాసం రాయగలగడం, ప్రసంగించడం ఏ రంగంలో అయినా చాలా అవసరం అన్నారు. అనంతరం గత 20 రోజులుగా పాఠశాల, మండల, జిల్లా స్థాయిలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగంపై విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్ పోటీలలో అగ్రస్థానంలో నిలిచిన విద్యార్థిసులకు జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రము, పతకాన్ని అందజేశారు. అలాగే విద్యార్థులకు మార్గ నిర్దేశం చేసిన ఉపాధ్యాయులను ప్రశంసా పత్రాలతో కలెక్టర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో కె ఆర్ ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి జిల్లా విద్యాధికారి పివిజె రామారావు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి చిన్న నరసింహులు, జిల్లా సైన్స్ అధికారి జాకీర్ కలెక్టరేట్ ఏవో రాధిక, కలెక్టరేట్ సిబ్బంది, ఉపాధ్యాయులు, పలువురు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

చల్లపల్లి మేజర్ న్యూస్ : స్థానిక నారాయణరావు నగర్ లోని మోడల్ పాఠశాలలో 76వ రాజ్యాంగ దినోత్సవాన్ని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు, హెచ్ఎం కైతేపల్లి దాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ కోట విజయరాధిక, ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, నాటక అకాడమీ చైర్మన్ పైడిపాముల స్వప్న,లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జనసేన ముఖ్యనేత అనుముకొండ పూర్ణచం ద్రశేఖరరావు(ప్రెస్ పూర్ణ) రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్. అంబేద్కర్ చిత్రపటాన్ని పాఠశాలలో బహూకరిం చారు. విద్యార్థులకు నోటు పుస్తకాలు, పలకలు, స్టేషనరీని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాక మిటీ ఛైర్మన్ మాచర్ల సీతామహాలక్ష్మి, ఉపాధ్యాయులు సిహెచ్. రాధారాణి, టి.విజయదుర్గ, పి. దుర్గాప్రసాద్, పి. బుల్లియ్య, తెలుగుమహిళ బావిశెట్టి కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.

## వాసవీక్లబ్ ఆధ్వర్యంలో నేత్రదానం

చల్లపల్లి మేజర్ న్యూస్ : చల్లపల్లి వాసవీక్లబ్ ఆధ్వర్యంలో నేత్రదానం జరిగింది. చల్లపల్లికి చెందిన అన్నవరపు శ్రీనివాసరావు అత్త మామిడి ఆదిలక్ష్మి మృతిచెందగా, నేత్రదానం ఆవశ్యకతను వాసవీక్లబ్ ప్రతినిధుల ద్వారా తెలుసుకున్న కుటుంబ సభ్యులు నేత్రదానం చేసేందుకు అంగీకరించారు. ఎల్.వి. ప్రసాద్ ఆసుపత్రికి చెందిన టెక్నీషియన్ సాయి చల్లపల్లి వచ్చి మృతురాలి కళ్ల నుంచీరెండు కార్నియాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో వాసవీక్లబ్ కార్యదర్శి గోళ్ల వెంకటరత్నం, గోళ్ల ద్రోణపూర్ణచం ద్రరావు, తమ్మన సతీష్, ఉరిమి రమేష్ తదితరులు పాల్గొన్నారు. నేత్రదానానికి అంగీకరించిన కుటుంబ సభ్యులను అభినందిస్తూ వారికి అభినందన పత్రాన్ని అందచేశారు.

## నిబంధనలు సడలించి ధాన్యం కొనుగోలు చేయాలి

మొవ్వ మేజర్ న్యూస్ : మండలంలో ఆరు కాలం కష్టించి వరిధాన్యం పండించిన రైతులకు, కౌలు రైతులకు మొంథా తుఫాన్ వల్ల మానుగాయ వచ్చి ఎక్కువ శాతం ధాన్యం మండలంలో రంగు మారి నష్టం కలిగించిదని, మండలంలో ఉన్న ప్రభుత్వ దాన్యం కేంద్రాల ద్వారా కొనుగోలు మంద కోడిగా సాగుతుందని కృష్ణాజిల్లా రైతు సంఘం అధ్యక్షులు కోసూరు శివ నాగేంద్రం ఆరోపించారు. బుధవారం మండల పరిధిలోని అవురుపూడి గ్రామంలో రోడ్లపై ఆరబెట్టిన ధాన్యాన్ని రైతు సంఘం నాయకులు పరిశీలించారు. కొన్ని గ్రామాల్లో సరిపడా గోనె సంచులు కూడా ఇంతవరకు పూర్తిస్థాయిలో సప్లై లేదు. నిబంధనలను తరలించి రంగు మారిన ధాన్యాన్ని గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం కృష్ణాజిల్లా అధ్యక్షులు శీలం నారాయణరావు,స్థానిక రైతులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధితురాలికి ఆర్థికసాయం

హనుమాన్ జంక్షన్ మేజర్ న్యూస్ : అనారోగ్యంతో బాధపడుతున్న బాలికకు గ్రామస్తులు అండగా నిలబడి మానవత్వాన్ని చాటారు.బాపులపాడు మండలం పెరికీడు గ్రామానికి చెందిన అబ్బూరి కృ పావరం గొంతు క్యాన్సర్తో బాధపడుతుండటం గమనించి నండూరి శర్మ, కొల్లిమర్ల రంగారావులు బుధవారం ఆర్థికసాయం నక్కాబాబు చేతుల మీదుగా రూ. 8వేలు అందించారు.ఇదే సమయం లో వాసవి సేవాట్రస్ట్ వారు క్యాన్సర్ పరీక్షల నిమిత్తం రూ.5వేలు నక్కా బాబు ద్వారా ఆందజేశారు.ఈ కార్యక్రమంలో రెడ్డియ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సుబ్రహ్మణ్యేశ్వరుని కళ్యాణం

హనుమాన్ జంక్షన్ మేజర్ న్యూస్ : సుబ్రహ్మణ్యుడు అంటే బ్రహ్మజ్ఞానాన్ని ఇష్టపడేవాడు అని అర్థమని అందుకే శక్తికి, ముక్తికి సుబ్రహ్మణ్యషష్టినాడు శ్రీ వల్లీదేవసేన సమేతంగా సుబ్రహ్మణ్యేశ్వరుని కళ్యాణం చేయడం జరుగున్నదని అర్చకులు దేవంభట్ల పురుషోత్త మశర్మ తెలిపారు. బాపులపాడు మండలం వేలేరు, కానుమోలు,వీరవల్లి గ్రామాల్లో బుధవారం సుబ్రహ్మణ్యషష్టి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెరికీడు గ్రామంలోని శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో సూర్య నాగరాజు, సుశీలకుమారి దంపతుల ఆధ్వర్యంలో స్వామి వారి కళ్యాణం వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నండూరి శర్మ, నక్కా బాబు, పుట్టి రాంబాబు, మహిళలు పాల్గొన్నారు. ఆరుగొలనులోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో అర్చకుడు దేవంభట్ల పురుషోత్తమశర్మ పర్యవేక్షణలో శ్రీధర్, సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కళ్యాణంలో 10మంది దంపతులు పాల్గొన్నారు. తదనంతరం చింతల వెంకటశివఅప్పారావు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో 700మందికి పైగా భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు.వేలేరులోని పార్వతీరామలింగేశ్వరస్వామి ఆలయంలో ధర్మకర్త అవిర్నేని బాబూరావు పర్యవేక్షణలో ఫణిభూషణం, జయ దంపతుల ఆధ్వర్యంలో శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వ స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.అనంతరం స్వామి వారి గ్రామోత్సవం నిర్వహించారు.గ్రామస్తులతో పాటు మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## స్వర్గీయ మండలి విగ్రహానికి జనసేన నాయకుల నివాళి

అవనిగడ్డ మేజర్ న్యూస్ : ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి దివిసీమ గాంధీ స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. బుధవారం స్థానిక వంతెన సెంటర్లోని కృష్ణారావు విగ్రహానికి జనసేన పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఏఎంసీ వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బచ్చు శ్రీహరి, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, పెనుమాక రమేష్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గాంధీ క్షేత్రం కమిటీ కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, జనసేన ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్ పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

## గుడివాడ ఆర్డీఓ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులు పరిశీలించిన, జిల్లా కలెక్టర్ డీ కే బాలాజీ

కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్ మేజర్ న్యూస్ : జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ బుధవారం మధ్యాహ్నం గుడివాడ రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) కార్యాలయాన్ని సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. వివిధ అంశాలకు సంబంధించిన రిజిస్టర్లు, నెలవారి నివేదికలు, పలు సర్వేల పురోగతి, కార్యాలయంలోని ఖాళీ పోస్టులు తదితర వివరాలపై గుడివాడ ఆర్డీఓను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో ఆయన డిస్పాచ్ రిజిస్టర్, పే బిల్, ట్రెజరీ రీకన్సిలేషన్, ట్రెజరీ బిల్ రిజిస్టర్, టూర్ ప్రోగ్రాం, ల్యాండ్ అక్విజిషన్, ల్యాండ్ ఎంక్రోచ్మెంట్ యాక్ట్, ఆర్ ఓ ఆర్, హౌస్ సైట్స్ తదితర రిజిస్టర్లను స్వయంగా పరిశీలించి వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ జి బాలసుబ్రహ్మణ్యంతో పాటు కార్యాలయ ఉద్యోగులు ఉన్నారు.

## వాడవాడలా రాజ్యాంగ దినోత్సవం

ఘంటసాల, మేజర్ న్యూస్: మండల కేంద్రమైన ఘంటసాలలోని, ఘంటశాలపాలెం చినహరిజనవాడలో 73 వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి బుధవారం గ్రామ సర్పంచ్ దోనే రజని, తహశీల్దార్ బి. విజయప్రసాద్ లు పూలదండ వేసి నివాళులు అర్పించారు. సర్పంచ్ రజని మాట్లాడుతూ బాబాసాహెబ్ డా.బి.ఆర్. అంబేద్కర్ రాసిన రాజ్యంగం ఈ దేశానికి శిరోధార్యమనీ, ప్రతి ఒక్కరూ ఈ రాజ్యంగాన్ని అనుసరించాలన్నారు. తహశీల్దార్ మాట్లాడుతూ అన్ని దేశాల రాజ్యాంగాలను బి.ఆర్. అంబేద్కర్ చదివి సమపార్జన చేసి, ప్రపంచ దేశాలు మన దేశం వైపు చూసేలా రాజ్యాంగాన్ని రచించారనీ, ఆయన జీవితమే ఈ దేశానికి అర్పించారనీ ఈ రాజ్యాంగ దినోత్సవం రోజున బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూల దండ వేయటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అలాగే అన్ని గ్రామ పంచాయితీలలో, కృషి విజ్ఞాన్ కేంద్రంతో పాటు అన్ని కార్యాలయాలలో రాజ్యంగ దినోత్సవం సందర్భంగా డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి సర్పంచ్లు, కార్యదర్శులు పూల దండులు వేసి ఘననివాళులు అర్పించారు.

## సింహ ద్వార పూజా కార్యక్రమంలో మంత్రి సారధి

మొవ్వ మేజర్ న్యూస్: మండల పరిధిలోని అయ్యంకి గ్రామ శివారు కారకంపాడు గ్రామంలో నూతనముగా నిర్మిస్తున్న శ్రీ శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత శ్రీముఖలింగేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం సింహ ద్వారం పూజా కార్యక్రమంలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొన్నారు. తొలిత మచిలీపట్నంపార్లమెంటు మాజీ సభ్యులు దివంగత కె.పి రెడ్డెయ్య కుమారుడు కొలుసు కృష్ణ కాంత్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మంత్రి సారథితల్లి కొలుసు సామ్రాజ్యం, దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులు మాగంటి పరమేశ్వరరావు డొక్కు వెంకట్, సర్పంచ్ సునీల్ కుమార్ పాల్గొన్నారు.

## జుజ్జవరంలో కన్నుల పండుగగా షష్టి వేడుకలు

పామర్రు మేజర్ న్యూస్ : మండల పరిధిలోని జుజ్జవరంలో వేంచేసి ఉన్న శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం షష్టి వేడుకలను అత్యంత వైభవంగా, కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు స్వామి వారి కళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం తీర్థప్ర సాదాలు స్వీకరించారు. పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా కూడా ఈ షష్టి వేడుకల్లో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారి కళ్యాణం అనంతరం దేవాలయ ప్రాంగణంలో పెద్ద ఎత్తున అన్న సమా రాధన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజా తో పాటు పామర్రు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జన్ను శోభన్ బాబు, తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొ న్నారు. తొలుత గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు.

## 28న పర్రచివరలో ఉచిత మెగా వైద్య శిబిరం

అవనిగడ్డ, మేజర్ న్యూస్ : దివిసీమకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త బొండాద రాఘవేంద్రరావు 51వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన స్వగ్రామమైన నాగాయలంక మండలం పర్రచివరలో ఈనెల 28వ తేదీన ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు బొండాద ఫౌండేషన్ ప్రతినిధి వంగర శేషగిరిరావు తెలిపారు. బుధవారం అవనిగడ్డ ప్రెస్ క్లబ్ లో ఉచిత మెగా వైద్య శిబిరం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శేషగిరిరావు మాట్లాడుతూ బొండాద గ్రూప్ సి.ఎం.డి రాఘవేంద్రరావు జన్మదినాన్ని పురస్కరించుకుని బొండాద ఫౌండేషన్ చైర్ పర్సన్ నీలిమ ఆధ్వర్యంలో తాడేపల్లి మణిపాల్ హాస్పిటల్ సౌజన్యంతో ఈ నెల 28వ తేదీన ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకూ నిర్వహించే ఈ వైద్య శిబిరంలో గుండె, మూత్రపిండాలు, నరాలు, ఎముకలు, చిన్న పిల్లలకు సంబంధించిన సమస్యలకు ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించడంతో పాటు మహిళలకు ఉచితంగా క్యాన్సర్ పరీక్షలు చేయనున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని పర్రచివర పరిసర ప్రాంతాల్లోని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా శేషగిరిరావు కోరారు. ఈ సమావేశంలో బొండాద ప్రతినిధి భానుచంద్, ప్రెస్ క్లబ్ కార్యదర్శి పుట్టి శ్రీనివాసరావు, ప్రింట్ అండ్ మీడియా జర్నలిస్టులు అలపర్తి గోపాలకృష్ణ, నాగినేని మునీశ్వరరావు, కంచర్లపల్లి వెంకట నాంచారయ్య పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్ ద్వారా సమస్యల పరిష్కారం

అవనిగడ్డ, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు పరిష్కరిస్తున్నట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. బుధవారం అవనిగడ్డ గ్రామ పంచాయతీ కార్యాల యం ఆవరణలోని నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ కార్యాలయంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు ప లు అంశాలపై 23 అర్జీలు సమర్పించారు. వీటిలో ప్రధానంగా అవనిగడ్డ పంట కాలువ ఇరువైపులా ఉన్న ఆక్రమణలను తొలగించాలని, ప్రధాన రహ దారి పై ఆక్రమణలను సైతం తొలగించాలని భారతీయ జనతా పార్టీ నాయ కులు అర్జీలను సమర్పించారు. అర్జీలను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, నియోజక వర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు పరిశీలించి, పరిష్కారాలపై సంబంధిత శాఖల అధికారులతో చర్చించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి తోట శ్రీనివాసరావు, సీఏపీ కార్యాలయ సిబ్బంది, రెవిన్యూ, మండల పరిషత్ అధికారులు, ఆర్.అండ్.బీ, పంచాయతీరాజ్, ఇరిగేషన్, ఆర్.డబ్ల్యూ.ఎస్, డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

చింతలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో..

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవం... మన బడి-మన వేడుక..






**విజయవాడ, మేజర్ న్యూస్ :** చింతలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా రాజ్యాంగ వేడుకలు జరిగాయి. ఇందులో భాగంగా విద్యార్థులకు రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. రాజ్యాంగ పిత బీ.ఆర్.అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి అనంతరం విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులకు భారత రాజ్యాంగం మీద క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు ఇచ్చారు. విద్యార్థులు పలు వేశాధారణతో భారత దేశం లౌకిక రాజ్యం అని ఆకట్టుకున్నారు.

అంబేద్కర్‌గా సైదులు, బాబు రాజేంద్ర ప్రసాద్‌గా సాత్విక్ వేశాధారణతో అభినయం చేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బెల్లం కొండ సాంబశివరావు, ఉపాధ్యాయులు వెంకట్, సుధారాణి, కిరణ్, సురేష్, రాజేశ్వరి, జానీమియా ప్రవీణ్, లావణ్య, రహీనా, సత్య నారాయణ, నాగేశ్వరావు పాల్గొన్నారు.







# శ్రీ చైతన్య పాఠశాలలో విజయవంతంగా నాసా కిట్ ప్రధానోత్సవం




**కృష్ణలంక మేజర్ న్యూస్ :** స్థానికతో శ్రీ చైతన్య కృష్ణలంక శాఖలో నాసా త్రిషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ అంతరిక్ష పరిశోధనా సంస్థ నిర్వహించే సైన్స్ ప్రాజెక్ట్ లో పాల్గొనే విద్యార్థులకు నాసా కిట్ ప్రధానం స్మార్ట్ లివింగ్ ప్రోగ్రామ్లో భాగంగా ప్రముఖ సైకాలజిస్ట్ చే ఫిట్ ఇండియాలో భాగంగా ఆహారం, ఆరోగ్య విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. మహలక్ష్మి మాట్లాడుతూ నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ (నాసా) అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ కేవలం అంతరిక్షాన్ని అన్వేషించడమేకాదు, మనదైనందిన జీవితాలను మెరుగుపరచడానికి, భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిని అందించడానికి నిరంతరం కృషి చేసే ఒక ముఖ్యమైన శాస్త్రీయ సంస్థ నాసా. అంతరిక్ష పరిశోధన, శాస్త్రీయ పరిశోధన, సాంకేతిక అభివృద్ధి, మానవ జీవితానికి ప్రయోజనాలు, ప్రపంచ సహకారం, మానవ అంతరిక్ష ప్రయణం, హబుల్ టెలిస్కోప్, భూమి అధ్యాయనం, శాస్త్రీయ ఆవిష్కరణలు, ప్రయోజనం, భారతీయ మూలాలు మొదలైన అంశాలలో ప్రాముఖ్యతను తెలియజేస్తు, ప్రతి ఒక్క విద్యార్థి. సరికొత్త శాస్త్రవేత్తలుగా అభివృద్ధి చెందడానికి మంచి మార్గం నాసా అని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యతిథిగా విచ్చేసిన స్పార్క్ సైకాలజిస్ట్ కౌన్సిలింగ్ సెంటర్‌లో కౌన్సిల్ సైకాలజిస్ట్ లయన్ డాక్టర్ రమేష్ బావిశెట్టి పాల్గొని మాట్లాడుతూ ఫిజికల్ గా, మెంటల్, సోషల్ గా బాగుంటేనే ఆరోగ్యంగా ఉంటారు. ఎమోషన్స్ కంట్రోల్గా ఉంచుకొని లక్ష్యాన్ని సాధించాలంటే తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను గౌరవించాలి, స్వీయ క్రమశిక్షణ, తాదాత్మ్యత, తినే ఆహర విషయంలో జాగ్రత్తలు, వ్యాయాయం మొదలైనవి ఆరోగ్యకరమైన జీవన శైలికి పునాదిఅని ఆరోగ్య ఆవశ్యకతను వివరించారు. నాసా ప్రాజెక్ట్ లో పాల్గొనే విద్యార్థులకు నాసా కిట్ ప్రధానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఈజియం యం.మురళి కృష్ణ, ఆర్.ఐ. జె.రాజేష్ బాబు, కోఆర్డినేటర్ సిహెచ్.సురేష్ బాబు, ఇచ్చార్జులు, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.



# రోగులపాలిట సీఎంఆర్ఎఫ్ వరం : ఎమ్మెల్యే యార్లగడ్డ



**గన్నవరం, నవంబర్ 26, మేజర్ న్యూస్ :** వైద్య చికిత్సకు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న రోగుల పాలిట ముఖ్యమంత్రి సహాయనిధి వరం లాంటిదని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. గన్నవరం నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 37 మంది రోగులకు ఎమ్మెల్యే యార్లగడ్డ సిఫార్సు మేరకు రూ.20.10 లక్షలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సాయం మంజూరు అయింది. మంజూరయిన చెక్కులను మంగళవారం రాత్రి గన్నవరంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో యార్లగడ్డ చేతుల మీదుగా రోగులకు, వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టి గన్నవరం నియోజకవర్గానికి ఎక్కువ సంఖ్యలో నిధులు మంజూరు చేయిస్తున్నట్లు చెప్పారు. ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న పేద రోగులు ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొని లబ్ధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, మండల పార్టీ అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, దయాల రాజేశ్వరరావు, టిడిపి నాయకులు కొమ్మరాజు సుధీర్, పడమట రంగారావు, గుజ్జర్లపూడి బాబురావు తదితర టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప దేవాలయంలో విగ్రహాల ప్రతిష్ట



**పామర్రు మేజర్ న్యూస్ :** శ్రీ మహా శాస్త అయ్యప్ప స్వామి దేవాలయం ను పద్దెనిమిది మెట్లు (పదునెట్టాంబడి) తో పామర్రు – కొండిపర్రు శివారు వీరాంజనేయ పురంలో సిద్ధాంతి ఆరేపల్లి నాగరాజు గురుస్వామిచే నిర్మింప పడిన నూతన ఆలయంలో బుధవారం ప్రతిష్ట మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. పంచలోహ వినాయక, అయ్యప్ప, సుబ్రహ్మణ్య స్వామి, శివ, విష్ణుమూర్తుల విగ్రహాల ప్రతిష్ట భక్తుల కోలహాల నడుమ అత్యంత కనుల పండుగ జరిగింది. కాగా ప్రతిష్టించిన ఈ విగ్రహాలను కాణిపాకం, అరుణాచలం, శబరిమల దేవాలయాల్లో సంప్రోక్షణ అభిషేకాలు జరిపించి తీసుకొచ్చి ప్రతిష్ట చేయటం విశేషమని ఆలయ నిర్మాణకర్త ఆరేపల్లి నాగరాజు సిద్ధాంతి తెలిపారు. ఈ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన వేలాది మంది భక్తులకు అన్న సమారాధన నిర్వహించారు.

## పెదమద్దాలిలో వైభవంగా సుబ్రహ్మణ్య షష్టి వేడుకలు




**పామర్రు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పెదమద్దాలి శివాలయంలో సుబ్రహ్మణ్య షష్టి వేడుకలను బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ నిర్మాణ దాతలు చలసాని రవి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ఆలయంలో తీర్థ, ప్రసాదాలను అందించారు.

## కరాటేలో బంగారు పతకాలు సాధించిన మదర్ థెరిస్సా విద్యార్థులు



**పామర్రు మేజర్ న్యూస్ :** కరాటే, కుంగుఫూ 12వ జాతీయస్థాయి ఛాంపియన్ పోటీలలో పాల్గొన్న పామర్రు మండలం రాపర్లలోని మదర్ థెరిస్సా ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు బంగారు పతకాలను సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్.పుష్ప ఆధ్వర్యంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు బంగారు పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఒంగోలులో జరిగిన ఈ జాతీయ స్థాయి పోటీలలో పాఠశాలలో 1వ తరగతి చదువుతున్న సిహెచ్. జై, 3వ తరగతి చదువుతున్న డి.శ్రేయాన్షి, 4వ తరగతి చదువుతున్న జి.సిద్ధార్థ, బి.లోహితాస్వ, యూకెజి విద్యార్థిని డి.నిహన్వి లు ఆయా విభాగాలలో విజేతలుగా నిలిచి బంగారు పతకాలను సాధించినట్లు ప్రిన్సిపాల్ పుష్ప తెలిపారు. ఈ సందర్భంగా వీరికి శిక్షణ అందించిన శంకర్ బాబును పలువురు అభినందించారు.

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య నందు నందిగామ టౌన్, నందిగామ రూరల్, కంచికచర్ల, వీరులపాడు, చందర్లపాడు మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999